విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, జనవరి 2024

విద్యుత్తు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర – డోన్‌రూరల్: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడింగ్ వర్కర్స్‌కు పని భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నక్కి రామన్న భవనంలో జరిగిన సమావేశనికి అధ్యక్షులుగా ఏఐటీయూసీ నియోజక వర్గం అధ్యక్షులు పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 48మంది కార్మికులు ఏఐటీయూసీ చేరారన్నారు. విద్యుత్‌రంగంలో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. ఈరంగంలో పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడింగ్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులుగా శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా మద్దిలేటినాయుడు, కార్యదర్శిగా నాగేంద్ర, సహాయ కార్యదర్శిలుగా తిమ్మరాజు, విజయకుమార్, కోశాధికారిగా కృష్ణమూర్తులను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ ఎస్టీయూ నాయకులు సుంకన్న పాల్గొన్నారు.

పేదల పక్షాల నిలిచిపోరాడిన పత్రిక విశాలాంధ్రయే

విశాలాంధ్ర డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర–నందికొట్కూరు: నాటి నుండి నేటి వరకు పేదల పక్షాల నిలుస్తూ..వారి గొంతుకను వెలిగెత్తి చాటిన పత్రిక విశాలాంధ్ర అని ఎమ్మెల్యే ఆర్థర్ పేర్కొన్నారు. విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2024 నూతన సంవత్సర డైరీని ఎమ్మెల్యే ఆర్థర్ బుధవారం నంది కొట్కూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైసీపీ నాయకులతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనూతన సంవత్సరంలో నియోజవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. విశాలాంధ్ర జాతీయ దినపత్రిక పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎప్పటినుంచో ముందుండి మంచి మంచి కథనాలు రాస్తూ పేద ప్రజలను చైతన్య పరిచే దిశగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ ఆవిష్కరణలో విశాలాంధ్ర నందికొట్కూరు విలేకరి ఆంజనేయులు, కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుస్సేన్, ధర్మారెడ్డి, తుమ్మలపల్లి విక్టర్, దామగట్ల ఏసురత్నం, వైసీపీ పట్టణ మండల విభాగం అధ్యక్షురాలు డా.వనజ, సంగం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహమంటే ఇదేరా..!

మిత్రుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థికసాయం

విశాలాంధ్ర–అవుకు: స్నేహితులంటే సంతోషాలలోనే కాదు కష్టాలలోనూ తోడుగా ఉంటామని చిన్ననాటి స్నేహితులు నిరూపించారు. వివరాల్లోనికి వెళితే తమతో పాటు అవుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన చిన్ననాటి స్నేహితుడు తెలుగు పుల్లయ్య నూతన ఇంటి నిర్మాణంలో భాగంగా విద్యుత్ మోటార్ సాయంతో నీటిని చల్లుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గతేడాది నవంబర్ 4న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలుగు పుల్లయ్యతో పాటు విద్యనభ్యసించిన చిన్ననాటి స్నేహితులందరూ కలిసి తమవంతుగా రూ.81 వేలు తెలుగు పుల్లయ్య కూతురు భవ్య పేరు మీద తపాల కార్యాలయంలో డిపాజిట్లు చేసి పుల్లయ్య భార్య వరలక్ష్మికి సదరు బాండును అందించారు. తన భర్త మీద గౌరవంతో ఆర్థిక సాయాన్ని అందించిన వారందరికీ వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని, కూతురిని బాగా చదివించాలని సూచించారు. ఇకపై ఎలాంటి అవసరం వచ్చినా అందుబాటులో ఉంటామని మిత్రులు వారికి భరోసా నిచ్చారు. కార్యక్రమంలో మాబు, మల్లికార్జున, బాబి, సిద్ధిక్, మధు, కిషోర్, విజయ్, వెంకటేష్, కిరణ్, కిషన్, మద్దిలేటి, ముఖేష్, తులసిరాం, బలరాముడు, మధు, టి రాజేష్, వంశీ, కంబగిరి, జక్కా రాజేష్, రాముడు, శ్రావణ్, శ్రీను, సుంకన్న, శేషుడు, బాల మద్దిలేటి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయమార్గంలో నడుద్దాం..!

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర –నంద్యాల : ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన డా.బి.ఆర్. అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా డా.బి.ఆర్. అంబేద్కర్ ఛాయాచిత్ర ప్రదర్శనను జేసీ జ్యోతి వెలిగించి,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 19న విజయవాడలో దాదాపు రూ.400 కోట్లతో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో పాటు 125 అడుగుల డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా ఘనంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈనేపథ్యంలో సామాజిక సమతా సంకల్పం (జన్ బాగీదరి) కార్యక్రమాన్ని, ఛాయాచిత్ర ప్రదర్శన కలెక్టరేట్లో నిర్వహించడం జరిగిందన్నారు.

నేడు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర –బనగానపల్లె: తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామా రావు వర్ధంతి సందర్భంగా నేడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరై రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సంక్రాంతి సెలవులు పొడిగింపు

విశాలాంధ్ర–నందికొట్కూరు: సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈనెల 18వరకు పాఠశాలలకు సెలవులు ఇవ్వగా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కోరిక మేరకు మరో మూడు రోజులు సెలవులు పొడిగిస్తూ ఈనెల 22న పాఠశాలలు తెరుస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ తెలియజేయడం జరిగిందని మండల విద్యాధి కారిని ఫైజునిసా బేగం విలేకరులకు తెలిపారు.

గ్రామీణుల చెంతకే మెరుగైన వైద్యం-ఎమ్మెల్యే

విశాలాంధ్ర – అవుకు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథంలోని ప్రభుత్వము గ్రామీణ ప్రాంత ప్రజల కోసం మెరుగైన వైద్యాన్ని అందించాలని లక్ష్యంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.2.43 కోట్లతో నిర్మించిన రక్తనిధి కేంద్రం, ఆపరేషన్ థియేటర్-1,2, చిన్నపిల్లల విభాగం,జనరేటర్, అటెండర్స్ గదులు, నమాజ్ కొండ మీద రూ.1.43 లక్షలతో నిర్మించిన 2.50 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి శ్రీలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి,ఓబుల్‌రెడ్డి,వైసీపీ ముఖ్య నాయకులు విగ్నేశ్వర్‌రెడ్డి,తిరుపాల్రెడ్డి,శ్రీనివాసరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యబృందం, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ ప్రారంభం

కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్ల బుధవారంలో రూ.3.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రాథమిక వైద్యశాలను జడ్పి చైర్మన్ పాపిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌భాష, ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ అథారిటీ కార్పొ రేషన్ చైర్మన్ గిరిజరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సంక్షేమాభివృద్ధి రూ.1,700 కోట్లతో చేయడం జరిగిందన్నారు. మరోమారు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

బాచేపల్లెకి చేరుకున్న అహోబిలేశుడు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : అహోబిలేసుని ఉత్సవపల్లకి బాచేపల్లె చేరుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అహోబిలం పుణ్యక్షేత్రంలో మంగళవారం రాత్రి లక్ష్మీ నరసింహ స్వామి పారుపేట ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటగా అహోబిలేసుని పారువేట ఉత్సవ పల్లకి బాచేపల్లితండాలో పూజలు అందుకుని అక్కడి నుండి రాత్రి బాచేపల్లి చేరుకుంది. గ్రామ శివారులోకి జ్వాల నరసింహ స్వామి, ప్రహ్లాద వరద స్వామి కొలువుదిరిన ఉత్సవ పల్లకి చేరుకోగానే గ్రామ పెద్దలు, ప్రజలు పెద్దఎత్తున తరలి వెళ్లి మేళ తాళాలు, భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా గ్రామంలోకి చేరుకున్న స్వామి పల్లకి బుధవారం వీధి వీధినా ఏర్పాటు చేసిన తెలుపుల వద్ద ఆసీనులై ప్రజల నుండి పూజలు అందుకున్నారు. శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి బాచేపల్లి గ్రామం చేరుకొని అహోబిశుని ఉత్సవ పల్లకిలో కొలువై ఉన్న ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించారు.

బీసీ సభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర –ఆత్మకూరు టౌన్‌ఆ ఈనెల 18న జరిగే బి.సి.రథయాత్రతో పాటు బైక్‌ర్యాలీ, బహిరంగ సభ విజయవంతానికి ఆత్మకూరులోని అన్నికుల సంఘాల నాయకులతో జాతీయ బీసీ సంక్షేమ సంఘ నాయకులు బుధవారం కలిసి మద్దతును కోరారు. నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు చంద్రశేఖర్, పెద్దస్వాములు, పాములేటి శివ, ఎల్లప్పలను, మేదర సంఘము నాయకులను తిమ్మయ్య, తిరపతయ్య, సిద్దయ్య, శంకర్‌లను కలసి సమావేశానికి రావాలని ఆహ్వానించారు.

అడవులు-వన్యప్రాణుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర–పాములపాడు : నల్లమల్లఅడవులు-వన్యప్రాణుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆవుల పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నల్లమల్ల ఫారెస్ట్ నంద్యాల జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆవుల వెంకటనారాయణ రెడ్డి అన్నారు బుధవారం ఎన్ ఎస్ టి ఆర్ ప్రకాశం మరియు నంద్యాల జిల్లాల అటవీశాఖ అధికారులకు ఎఫ్ డి ఎఫ్ టి మూర్తి, నంద్యాల డిఎఫ్ఓ అనురాగ మీనా ,ఆత్మకూర్ డిఎఫ్ఓ మార్కాపురం డిఎఫ్ఓ లకు 10 లక్షలు విలువ కల15 గ్రాస్ కట్టర్స్ (గడ్డిని కోసే మిషన్లు), 15 ఎయిర్ బ్లోయర్స్ (గాలి ద్వారా మంటలు ఆర్పే మిషన్లు) ఆవుల పుల్లారెడ్డి అరిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆవుల వెంకటనారాయణ రెడ్డి, రక్ టెన్ సింపాని జపాన్ ఎండి సీఈవో నెరెన్ నారాయణ,రుక్ టెన్ సింపాని జర్మనీ హెడ్ వి బద్రీనాథ్ లు ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్యప్రాణుల అభివృద్ధి, అడవుల అభివృద్ధిలో భాగస్వాములు కావడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ వైల్డ్ వార్డెన్ పువ్వాడి భాస్కర్, వెలుగోడు ఎంపీపీ లాలం రమేష్, సూర్యం రెడ్డి ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించిన ఘతన వైసీపీదే

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి వైసీపీ ప్రభుత్వం అందిస్తూ ఉందని ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొండపల్లి-ఆర్.పాంపల్లెలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు దేశంలో ఇప్పటికే పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన పథకాలను అనుసరిస్తూ ఆదర్శంగా తీసుకుంటున్నారని గుర్తు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితిలో కూడా రైతులకు అండగా ఉంటూ పంటలకు సాగునీరు అందించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. లబ్ధిదారులకు అందిన పథకాలను వివరిస్తూ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నకు అందరూ మద్దతు పలకాలని కోరారు.

వాయిద్య కళాకారుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర–ఆళ్లగడ్డ: వాయిద్య, క్షవుర కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం నుండి 4 రోడ్ల సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. శివాలయంలో జరిగిన వాయిద్య, క్షవుర సంఘ కళాకారుల సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వాయిద్య, క్షవుర కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని,గుర్తింపు కార్డు కల్గిన వాయిద్య, క్షవుర కళాకారునికి రూ.6వేల ఫించన్, ప్రతి కళాకారునికి ప్రభుత్వమే వృత్తులకు సంబంధించిన పరికరాలు, 3 సెంట్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. పట్టణాల్లో కాలనీలు ఏర్పాటు, మండలాల్లో ప్రభుత్వమే కమిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేసారు. హైకోర్టు న్యాయవాది నరసింహులు, క్షవుర, వాయిద్య సీనియర్ కళాకారులు, ఆయా వృత్తుల కళాకారులు వెంకటేశ్వర్లు, రుద్రవరం రాజు, బాల నరసింహులు, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

ఎస్మా చట్టాలు.. నోటీసులకు భయపడే ప్రసక్తి లేదు- ఏఐటీయూసీ

నందికొట్కూరు: ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘునాథమూర్తి

విశాలాంధ్ర–నెట్‌వర్క్ : అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేత విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సర్వీసుల చట్టం ఎస్మా ప్రయోగించి సమ్మెను నిషేధించి, నోటీసులు ఇస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతంగా చేస్తామని ఏఐటీయూసీ, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీల సమ్మెకు జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల మద్దతు లభించింది.

ఆళ్లగడ్డ: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు

డోన్‌లో..

పాములపాడు : దీక్ష కొనసాగిస్తున్న అంగన్వాడీలు

అంతరాష్ట్ర పాలబండ పోటీల విజేత పంచలింగాల

విశాలాంధ్ర – కొత్తపల్లి: ఉత్కంఠ భరితంగా సాగిన అంతరాష్ట్ర పాలబండ లాగుడు పోటీల్లో విజేతగా కర్నూలు మండల పరిధిలోని పంచలింగాల రైతు బైరపోగు వృషభాలు 2,441.2 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలిచాయి. మండల కేంద్రమైన కొత్తపల్లిలో శ్రీతాండవ మల్లేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా బుధవారం నిర్వహించిన అంతరాష్ట్ర పాలబండ పోటీలు దాతల సహకారంతో నిర్వహించారు. ఈ పోటీల్లో కర్నూలు జిల్లా పి.రుద్రవరంకు చెందిన ఎల్లగౌడ్ వృషభాలు 2,334.6 అడుగులు లాగి రెండో స్థానంలో నిలిచాయి. డోన్ మండలం మల్యాల ఎస్ఎస్వీ ట్రేడర్స్ కు చెందిన వృషభలు 2,167.4 అడుగులు లాగి తృతీయస్థానంలో నిలువగా, కోడుమూరు మండలం వెంకటగిరికి చెందిన కృష్ణ ప్రసాద్ వృషభాలు 2,098.2 అడుగులు లాగి నాలుగో స్థానం సాధించగా, కర్నూలు జిల్లా పి.రుద్రవరంకు చెందిన గోపాల్‌గౌడ్ వృషభాలు 1,859.2 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలువగా, తుగ్గలి మండలం ఆలంకొండకు చెందిన మునిరంగడు, బొందిమాడుగుల గ్రామానికి చెందిన షేక్షావలికి చెందిన వృషభాలు 1,835 అడుగులు లాగి ఆరో స్థానంలో నిలిచినట్లు నిర్వహకులు తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి దాత శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి రూ.50 వేలు, రెండో బహుమతి దాతలు జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డిలు రూ.30 వేలు, మూడో బహుమతి దాతలు ఆత్మకూరుకు చెందిన సీఎం ఆగ్రో ఏజెన్సీ, స్వరాజ్ ట్రాక్టర్ షోరూం, నందికొట్కూరు పట్టణానికి చెందిన ఐచర్ షోరూం నిర్వాహకులు రూ.20 వేలు, నాలుగో బహుమతి దాత నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్ధన్‌రెడ్డి రూ.10 వేలు, ఐదో బహుమతి దాత గజ్జల వెంకటరమణ యాదవ్ రూ.5 వేలు, ఆరో బహుమతి దాత తెలుగు అశోక్ రూ.3 వేలు చొప్పున సహకారం అందించారు. ఈ పోటీల్లో పాల్గొన్న రైతులు, పోటీలను తిలకించేందుకు వచ్చిన వారందరికీ గుణంపల్లి వెంకటరెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు పురుషోత్తం రెడ్డి, వాసుదేవ రెడ్డిలు ఉచిత అన్నదానం చేశారు. అంతకుముందు పోటీలను ఎంపీపీ కుసుమలత, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్ధన్ రెడ్డి, ఎస్ఐ హుశేన్ భాషలు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు రెడ్డి, సచివాలయ కన్వీనర్లు చింతమాను శ్రీనివాసులు యాదవ్, లింగారెడ్డి, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ పరశురాముడు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల సమీక్షించిన ఏజీఎం

విశాలాంధ్ర–నంద్యాల: దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ధనుంజయ రావు నేడు నంద్యాల రైల్వే స్టేషన్ తనకి చేసి అభివృద్ధి పనులను సమీక్షించారు. రైల్వేస్టేషన్ ఆధునికరణలకు రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యాలు మరింత మెరుగుపరిచి అందంగా తీర్చి దిద్దడం కోసమే ఈఅభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ పరిసరాలను రైల్వే ఇన్స్టిట్యూట్, రైల్వే కాలనీ తదితర ప్రదేశాలను పరిశీలించి అభివృద్ధి పనుల సమీక్ష చేశారు. క్రూలాబీ తనిఖీ చేస్తూలోకో పైలట్లో మరింత క్రమశిక్షణగా పని చేయాలని ప్రయాణికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు. సిబ్బంది పనితీరును పని వేళలు సంబంధిత అధికారి రవిప్రకాష్ తో సమీక్షించారు. అనంతరం ప్రత్యేక స్వీయ చోదక తనిఖీ క్యారేజ్ వాహనం ద్వారా నంద్యాల ఎర్రగుంట్ల లైను పరిశీలన కోసం వెళ్లారు. కార్యక్రమంలో ఆయనకు జనరల్ మేనేజర్‌తో పాటు గుంటూరు డివిజన్ మేనేజర్ శ్రీనివాసరావు, గుంతకల్లు డివిజన్, గుంటూరు గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు, నంద్యాల స్టేషన్ మేనేజర్ దొరస్వామి, ఆర్పిఎఫ్ సిబ్బంది, ఇతర రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గుంటూరు డివిజన్ అదనపు డిఆర్ఎం శ్రీనివాస్, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ హర్ష తదితర రైల్వే అధికారులు సిబ్బంది విశ్రాంతి గృహం రన్నింగ్ రూమును పరీక్షించారు. లోకో పైలట్లు, గార్డులకు సంబంధించిన సౌకర్యాలను పరిశీలించి ఏజీఎం ధనుంజయ రావు సంతృప్తిని వ్యక్తం చేశారు.

రైలులో మరుగుదొడ్లు ఏర్పాటు చేయండిఏజీఎం

కోవెలకుంట్ల: నంద్యాల- కడప రైలును రేణిగుంట వరకూ పొడిగించడంతో ప్రయాణీకులు కృతజ్ఞతలు తెలుపుతూ అదే రైలు పెట్టెల్లో కనీస సౌకర్యాలు అయినటువంటి మరుగుదొడ్లు లేక పోవడంతో ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారని రైల్వే శాఖ ఏజీఎంకు బుధవారం వినతిపత్రం అందించి విన్నవించారు. ఏజీఎం తనిఖీ నిమిత్తం కోవెలకుంట్ల రావడం జరిగింది. విషయం తెలుసుకొని కామని వేణు గోపాల్ రెడ్డి, గడ్డం అమర్‌నాథ్‌రెడ్డి, శమేన్‌భాషలు కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల-రేణిగుంట్ల 300 కి.మీ.దూరం ఉందని, రైలులో మరుగుదొడ్లను ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణ సమయంలో ప్రయాణీకులు ఎక్కడకు వెళ్లాలో అర్థం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే పగటి సమయంలో హైదరాబాదు లాంటి ముఖ్య పట్టణాలకు రైలు సౌకర్యం కల్పించాలని ఏజీఎంకు విన్నవించినట్లు వారు తెలిపారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

విశాలాంధ్ర–బనగానపల్లె: గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎంపీడీవో శివరామయ్య తెలిపారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో అధ్యక్షతన రెండు రోజులు పాటు పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ తరగతులు ప్రారంభమైనాయి.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ ఉద్యోగులు కలసికట్టుగా పని చేసి అభివృద్ధి పథంలో పయనించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ గురుప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తుదిపోరుకు చేరిన కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర–ఆత్మకూరుటౌన్‌ఆ క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని నియోజవర్గ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ఫైనల్ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా నియోజవర్గ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి హాజరయారు. కార్యక్రమంలో వెసీపీ పట్టణాధ్యక్షులు సయ్యద్‌మీర్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు రాజగోపాల్, శంకర్, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా పేదలకు వరం



విశాలాంధ్ర–నందికొట్కూరు : వైయస్సార్ బీమా పేదలకు వరము లాంటిదని కౌన్సిలర్ పి.శాంత కుమారి పేర్కొన్నారు.బుధవారం స్థానిక సాయి బాబా పేట 13వ వార్డులో మృతి చెందిన కాల కృష్ణప్రసాద్ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద రూ.10వేలను కౌన్సిలర్ శాంత కుమారి, వార్డు ఇన్‌చార్జ్ పి.రమేష్, వైసీపీ పట్టణ ఉపాధ్యక్షులు చింత విజ్జి, సచివాలయ సిబ్బంది బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మద్దిలేటి, వార్డు వాలంటీర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర–చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ రామిశెట్టి వీర భద్రుడు ఆధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షకులు మండల పరిషత్ పరిపాలన అధికారిణి భరణి కుమారి, స్వర్ణకుమార్లు పంచాయతీ సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచిలు, వార్డు సభ్యులకు అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కల్పించారు. మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

నేడే మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర –ఆత్మకూరు టౌన్‌ఆ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం (నేడు) స్మృత్యంజలి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 9గంటలకు గౌడ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తామన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

సీపీఐకి విరివిగా విరాళాలిచ్చి బాసటగా నిలవండి

విశాలాంధ్ర –ఆత్మకు రూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 1925 డిసెంబర్ 26 ఆవిర్భవించింది. పొత్తితలోని పోరటలు ఉనికి పెంచుకొని అనేక కుట్రలు, కేసులు, నిర్బంధాలు, నిషేధాలను ఎదుర్కొని భారతస్వతంత్ర సంగ్రామంలో అగ్రభాగాన నిలిచింది. దేశంలో కార్మిక రైతాంగం యువజన విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలతో పాటు మహిళా సాధికారత కొరకు వ్యవసాయ కూలీల ఉపాధి హామీ కొరకు ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాటలు చేస్తూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న పని గంటల హక్కులను హరిస్తుందన్నారు. అలాగే ప్రభుత్వరంగం సంస్థలు తెగ నలుగుతున్నది 32 మంది ప్రాణ త్యాగాలతో ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెగనరకడానికి పూనుకున్నది.. పెట్రో,డీజిల్,గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెడుతుంది. మొక్కుబడిగా కరోనా విపత్కర కాలంలో రూ.21 లక్షలకోట్లతో ఆత్మనిర్భర్ ప్యాకేజీ ప్రకటించింది. గవర్నర్ల వ్యవస్థ ద్వారా కేంద్రానికి రాష్ట్రాలకు ఉన్న ఫెడరల్ స్ఫూర్తి కాలరాస్తూ బీజేపీ మెతారా రాష్ట్ర ప్రభుత్వాలను కాలదోస్తూ మోడీ సర్కార్ ప్రజాస్వామ్యన్ని అవహాస్యం చేస్తోంది. రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కార్యక్రమంలో కేతన్, వెంకట శివుడు యాదవ్, సీపీఐ కొత్తపల్లి మండల వ్యవసాయ శాఖ కార్యదర్శి, సీపీఐ తాలూకా నాయకుడు టి ప్రతాప్, ఏఐటీయూసీ ఖాదర్‌వలి, మా భాష, జాకీర్,చాంద్‌భాష తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి... సీపీఐ

విశాలాంధ్ర-పత్తికొండ: పేద ప్రజలు నివాసం ఉంటున్న కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కవితకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు నివాసం ఉంటున్న వీకే ఆదినారాయణ రెడ్డి నగర్, దిద్ది చేను కొట్టాల కాలనీ, పార్వతి కొండ కొట్టాల కాలనీ, నల్లగుట్ట కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాల కిందట సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేపట్టి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని,పేదల కాలనీలలో కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆ కాలనీల వైపు కన్నెత్తి చూపకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్ద ఈరన్న, శాఖా కార్యదర్శులు శంకర్, నాగేంద్ర, రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బుట్టారేణుకకు వైసీపీ మొండిచెయ్యి

అసెంబ్లీ లేదా పార్లమెంట్ బరిలో నిలవాలని బుట్టా ఆశక్తి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : 2014 ఎన్నికలలో ఎవరూ ఊహించని విధంగా కర్నూలు పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన బుట్టా రేణుక విజయం సొంతం చేసుకున్నారు. 2014 ఎన్నికలలో రాష్ట్రంలో వైసీపీ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. అయినా కర్నూలు పార్లమెంట్‌లో బుట్టారేణుక మహామహులను ఢీకొని 24వేల ఓట్ల తేడాతో విజయం సాధించింది.అయితే ఆమె అనూహ్యంగా టీడీపీలో చేరడం జరిగింది. కర్నూలు పార్లమెంట్‌లో బుట్టా రేణుక తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించింది. నియోజకవర్గంలో బుట్టారేణుక ఎక్కడికి పోయినా ఆమెకు తగిన గుర్తింపు ఉండే పర్యటనలు చేయడం పనులుకూడా చేశారు. అయితే 2019 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో ఉన్న కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి దంపతులు టీడీపీలో చేరడం వలన బుట్టాకు ఎంపీసీటు కోల్పోయింది. అయితే ఆమె చివరి వరకు ఎమ్మిగనూరు లేదా ఆదోని అసెంబ్లీ సీటు ఇచ్చినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నా టీడీపీ ఆమెకు సీటు కేటాయించలేదు. దీంతో బుట్టా మనస్తాపంకు గురై వెంటనే వైసీపీలో చేరిపోయింది. వైసీపీ కూడా ఆమెకు 2019 ఎన్నికలలో సీటు ఇవ్వలేదు. కర్నూలు ఎంపీగా డాక్టర్ సంజీవకుమార్‌ను బరిలో నిలిపింది. తన సొంత సామాజిక వర్గంకు చెందిన సంజీవకుమార్ విజయం కోసం బుట్టా రేణుక ప్రచారం నిర్వహించారు. ఎన్నికల అనంతరం వైసీపీ బుట్టారేణుకకు మహిళా కోటా కింద ఎమ్మెల్సీ సీటు ఇస్తారని ఆశించారు. కానీ వైసీపీ ఆమెకు కర్నూలు జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎంపిక చేశారు. తాను హైదరాబాద్‌లో ఉన్నా ముఖ్యమైన కార్యక్రమాలకు హాజరు కావడమే కాకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూంది. 2024 ఎన్నికలలో తనకు ఎమ్మిగనూరు సీటు ఇవ్వాలని బుట్టారేణుక సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, పార్టీ ముఖ్యనాయకులను కోరడం జరిగింది. సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వయోభారంతో ఎన్నికలలో పోటీ చేయడం లేదని ఆయన ముందుగానే ప్రకటించారు. దీంతో తనకే సీటు వస్తుందని బుట్టా ఆశించారు.అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే కేశవరెడ్డి బుట్టారేణుకకు, రుద్రాగౌడ్‌కు సీటు ఇవ్వవద్దని అదిష్టానం పై వత్తిడి తీసుకు రావడంతో పాటు ఎమ్మిగనూరు నియోజకవర్గం పార్టీ సమన్వయ కర్తగా మాచాని వెంకటేష్‌ను ఆయన సూచించడంతో వెంకటేష్‌ను వైసీపీ ప్రకటించింది.బుట్టారేణుక సామాజిక వర్గంకు చెందిన వెంకటేష్‌ను నియమించడంతో బుట్టారేణుకకు ఎమ్మిగనూరు సీటు అందని ద్రాక్షా పండులా మారింది. కర్నూలు ఎంపీ సీటు ఇస్తారని ఆశించినా ఆసీటు ఇప్పటికేవైసీపీ మంత్రి గుమ్మనూరు జయరాంకు కేటాయించారు. మంగళగిరి బుట్టా సామాజిక వర్గం బలంగా ఉండటంతో బుట్టా రేణుకకు మంగళగిరిలో నారా లోకేష్‌పై బుట్టారేణుకను బరిలో నిలుపుతారని సోషల్ మీడియాలో కొంత ప్రచారం జరిగింది. అదే సామాజిక వర్గంకు చెందిన స్థానికుడైన గంజి చిరంజీవిని కాదని స్థానికేతరురాలైన బుట్టారేణుక ఇవ్వడం వలన ఏమాత్రం ఫలితం లేదని ఆలోచనతో అదిష్టానం ఆలోచన విరమించుకున్నట్లు తెలుస్తుంది.ఏది ఏమైనా ఈసారి సీటు ఇస్తే బరిలో నిలవాలని బుట్టా రేణుక ఎదురు చూస్తుంగా సీటు ఇచ్చేందుకు వైసీపీ ఆసక్తి చూపకపోవడం పై బుట్టారేణుక ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడవలసిందే.....

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- వెల్దుర్తి : విశాలాంధ్ర 2024 నూతన క్యాలెండర్ను బుధవారం తహశీల్దార్ శివ రాముడు, వీఆర్వోల, రమణారెడ్డి, ఆర్ఐ మస్తాన్, ఏపీవో రాజు నాయక్ ,టెక్నికల్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఇంచార్జి ఏఈ రవింద్, వర్క్ ఇన్స్పెక్టర్లు వర్ధమన్న యాసిన్ సిబ్బంది. చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ కార్యాలయం నందు మండల విశాలాంధ్ర పాత్రికేయుడు వడ్డె అశోక్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, మండల సహాయ కార్యదర్శి డి.రాజు, ఆటోయూనియన్ జిల్లా నాయకులుయేసయ్య,ఏఐటీయూసీ మండలఅధ్యక్షుడుమాధవస్వామి, సీపీఐ పట్టణ సహాయకార్యదర్శి చిన్నమాదులు, ఆటో యూనియన్ నాయకులు దేవరాజులు క్యాలెండర్‌ను ఆవిష్కరించినవారిలో ఉన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని అల్లుగుండు గ్రామ సిపిఐ పార్టీసభ్యత్వ నమోదును బుధవారం మండల కార్యదర్శిటి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.అల్లుగుండు గ్రామంలో సమావేశం నిర్వహించి సిపిఐపార్టీ సభ్యత్వాలనునమోదుచేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి డి.రాజు,చిన్నమాదులు,గ్రామశాఖ కార్యదర్శి ఎల్లప్ప, చిలిపి కృష్ణ, దశరథ, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీలర్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : తూకాల్లో మోసం చేస్తున్న డీలర్ ఉచ్చప్ప పై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని డీలర్ ఉచ్చప్ప కార్డు లబ్ధిదారులకు తూకాల్లో మోసం చేస్తున్నారని విమర్శించారు. అలాగే లబ్దిదారుల నుంచి బిల్లు కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజలు డీలర్ ను అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెపుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఆర్ ఐ మహేష్ కు ఎన్నిమార్లు విన్నవించినా ఇంతవరకు చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటన్నారు.ఈ విషయాన్ని పత్రికలో రాసినందుకు రిపోర్ట్ ను బెదరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిపోర్ట్ ను బెదరింపులకు గురి చేసిన డీలర్ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజి,బడేసాబ్,అంజి పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలు టీడీపీ గూటికే..

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు తలారిచిన్న లింగడు, శ్రీరాములు, సురేంద్ర, మధు, శీను ,సూరిబాబు,శివకృష్ణ,శేషాద్రి,రవీంద్ర ,శేఖర్,మాధులు, గిడ్డయ్య బ్రహ్మయ్య, రంగడు వీరితో పాటు మరికొంతమంది పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి కేఈ శ్యాంబాబు సమక్షంలో టిడిపిలో చేరినట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆలంకొండ నభిసాహెబ్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న పాలన ప్రజలకు, రైతులకు వ్యతిరేకంగా ఉందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని వారన్నారు.గతంలో చంద్రబాబు పాలన బాగుంది జగన్మోహన్ రెడ్డి పాలన చంద్రబాబు కన్నా మేలుకరంగా ఉంటుందని భావించి ఓట్లేసామన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి పాలన ఇంత ఘోరంగా ఉంటుందని ఊహించలేదని వారు తెలిపారు. వైసిపి పార్టీ నచ్చక టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా శ్యాంబాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని కార్యకర్తలకు ప్రజలకు రైతులకు అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రఫీ సాహెబ్, మండల నాయకులు గురుస్వామి, సోమలింగడు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామ్ నీలా అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నహ్యాటలో గత మూడు రోజుల నుండి ప్రజలకు త్రాగునీటి సరఫరాలు అంతరాయం ఏర్పడింది తప్ప పది రోజుల నుండి ప్రజలకు త్రాగునీరు అందడం లేదంటూ వచ్చిన పత్రికా ప్రకటనలు వాస్తవం లేదన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యపై విచారించాలని అలాగే సిబ్బంది ద్వారా సమస్యను అడిగి తెలుసుకున్నానని పైప్ లైన్ లీకేజీ సమస్య వల్ల మూడు రోజుల నుండి నీటి సరఫరాకు అంతరాయం కలిగిందంటూ సిబ్బంది తెలిపారన్నారు. మండలంలో వేసవిలో ఎలాంటి నీటి సమస్య ఏర్పడకుండా ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచ్ హే సానుల్ల మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య లేదని న్యూ బీసీ కాలనీలో కొత్తగా పైప్ లైన్ వేసామని మిగిలిన కాలనీలకు మంచినీటి పైప్ లైన్ వేయడానికి చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు త్రాగునీటి సౌకర్యం అందించే బాధ్యత తమదేనని అన్నారు భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి త్రాగునీటిసమస్య లేకుండా చూస్తామన్నారు.

అమరావతి ఆయిల్ డిపోను సీజ్ చేయాలి

జి.రంగన్న సీపీఐ పట్టణ కార్యదర్శి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: పట్టణ సమీపంలో కలుగట్ల రోడ్ నందు ఉన్న కల్తీ నూనె ను అమాయక ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అమరావతి ఆయిల్ డిపోను తక్షణమేసీ చేసి యజమానాన్ని అరెస్టు చేయాలని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న,రైతు సంఘం తాలూకా కార్యదర్శి జేసి జబ్బర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు శివారు ప్రాంతంలో అమరావతి ఆయిల్ డిపోను ఏర్పాటు చేసి ఈ ప్రాంతం గుండా పోయే గ్రామీణ ప్రజలకు అధిక ధరలకు కల్తీ నూనెను విక్రయిస్తూ, అమాయక ప్రజలు ఆ కల్తీను వాడడం వల్ల ప్రజలకు అనేక రోగాలు సంభవించడంతో పాటు చర్మవ్యాధులు రావడం జరుగుతుందని వారు తెలిపారు. పట్టణంలో కల్తీ నూనెను విక్రయిస్తే సంబంధిత అధికారులు తనిఖీ చేసే దొరికిపోతామని, భావించి ఊరు బయట అమరావతి ఆయిల్ డిపో ఏర్పాటు చేయడం జరిగిందని, ఊరు బయట నిర్వహిస్తే తనిఖీకి చేయడానికి ఏ అధికారి ముందుకు రాదని దాని ద్వారా కల్తీ నూనె వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని భావించి ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. కాబట్టి తక్షణమే తాహాశీల్దార్ స్పందించి అమరావతి ఆయిల్ డిపోను తనిఖీ చేసి, అక్కడి విక్రయించే నూనె పరీక్షించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు మల్లికార్జున గౌడ్, వీరేష్,విజయేంద్ర, శాంతప్ప,కాజా, నరసింహులు,తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

24 నుండి ఆడుదాం ఆంధ్ర

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 24 వ తేదీ నుండి 30వ తేదీ వరకు నియోజక వర్గస్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం ఆడుదాం ఆంధ్రా, ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ ప్రక్రియపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు,ఎంపీడీవోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీలు ఏ కారణంతో అయినా రీ షెడ్యూల్ అయి ఉంటే ఆ తేదీల్లో వాటిని పూర్తి చేసి, ఈ నెల 20 వ తేదీలోపు మండల, మున్సిపాలిటీ స్థాయిలో ముగింపు వేడుకలను నిర్వహించాలన్నారు. ముగింపు వేడుకల్లో గెలిచిన టీములకు ప్రొఫెషనల్ కిట్స్ అందజేయాలని కలెక్టర్ సూచించారు. గేమ్స్ కు సంబంధించిన స్కోరింగ్ కూడా ఆన్లైన్లో నిర్దిష్టంగా జరగాలని సూచించారు. స్కోర్ బోర్డ్ కు సంబంధించి సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలకు సూచించారు. ఈ ప్రక్రియ లన్నీ ఆన్లైన్ లో అప్డేట్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గస్థాయిలో ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకు సంబంధించి క్రీడా మైదానాలను గుర్తించడంతో పాటు జట్ల ఎంపిక, క్రీడల నిర్వహణ తదితర ఏర్పాట్లను చేయాలని నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ కి సంబంధించి గురువారం లోపు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్ లను ఆదేశించారు. ఈనెల 25 వ తేదీ నాటికి జెసి లాగిన్ లో కూడా ఈ ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన వారిని 22 ఏ నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ వారీగా పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. టెలి కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డిఆర్ఓ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు కారం సినిమాలో విలన్ పేర్లు లెనిన్ మార్క్స్ పేర్లు తొలగించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : హీరో మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమాలో విలన్ సునీల్ కు లెనిన్, జగపతిబాబుకు కారల్ మార్క్స్ పేర్లు పెట్టడాని నిరసిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని వెంకటేష్ టాకీస్ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి నగర అధ్యక్షులు బాబయ్య అధ్యక్షత వహించగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ ప్రపంచ గమనాన్ని పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా దాస్ క్యాపిటల్‌తో ప్రపంచ ప్రజలని మార్చినటువంటి కారల్ మార్క్స్ , మార్క్స్ సిద్ధాంతాన్ని అమలు చేసి కార్మికులతో పోరాడి రష్యాలో విప్లవం తెచ్చిన వీఐ లెనిన్ మహనీయుల పేర్లు లాభాల కోసం రచయిత దర్శకులు త్రివిక్రమ్ గుంటూరు కారం మూవీలో విలన్లకు ఆ పేర్లు పెట్టడం ఎంత ధైర్యం అని వెంటనే వాటిని తొలగించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సెన్సార్ బోర్డు దృష్టికి తీసుకెళ్లి తొలగిస్తామని అవసరమైతే త్రివిక్రమ్ ఇల్లును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. త్రివిక్రమ్ నీకే లాభాలు కావాలంటే దేశంలో దొంగ వ్యాపారస్తులు,దొంగ రాజకీయ నాయకులు, రాజకీయ పబ్బం కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టే దొంగ రాజకీయ ఉన్నారని వాళ్ల పేర్లు పెట్టుకొని సినిమాలు తీసుకో అంతేకానీ డబ్బులు సంపాదించుకోవడం కోసం లేదంటే కొంతమంది పెట్టుబడుదారుల మెప్పుకోసం లెనిన్, మార్క్స్ పేర్లు ఉపయోగించుకుంటే సహించబోమని హెచ్చరించారు. వెంటనే త్రివిక్రమ్ తన తప్పు తెలుసుకుని వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు .ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణ నగర నాయకులు చంటి, సురేంద్ర యాదవ్,చిన్న, శివ బాబ్జి రాజశేఖర్, వీరయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మార్క్స లెనిన్ పేరును సినిమాలోని విలన్లకు పెట్టడం హేయమైన చర్య

విశాలాంధ్ర - వెల్దుర్తి : సినిమాలలోని విలన్లకు మార్క్స లెనిన్ పేరు పెట్టడం హేయమైన చర్య అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, మండల సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని సినిమా టాకీస్ ఎదురుగా గుంటూరు కారం చిత్రం డైరెక్టర్ త్రివిక్రమ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సిపిఐ నాయకులు డి.రాజు, వెంకటేశ్వర్లు,చిలిపి కృష్ణ, ఎల్లప్ప, చందు పాల్గొన్నారు.

సిని దర్శకుడు త్రివిక్రమ్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సినీ దర్శకుడు త్రివిక్రమ్ పై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీ థియేటర్ ఎదుట త్రివిక్రమ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి హనుమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు చిరంజీవి, వినోద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణలో అంగన్వాడీలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అంగన్వాడీలు తమ హక్కుల కోసం చేస్తున్న సమ్మె బుధవారం జిల్లా కేంద్రంలోని కర్నూలు ధర్నా చౌక్ లో 37వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని జగనన్నకి చెబుదాం అంటూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అంగన్వాడీల దీక్ష శిబిరాన్ని సందర్శించి కోటి సంతకాల సేకరణలో భాగంగా అంగన్వాడీలకు మద్దతుగా సంతకాల బ్యానర్ పై మొదటి సంతకం చేస్తూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ అంగన్వాడీలు కోరుతున్న కోర్కెలు న్యాయమైనవని ప్రభుత్వం పట్టుదలకు పోకుండా వేతనాలు పెంచి సమ్మెను పరిష్కరింప చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కర్నూల్ ప్రాజెక్ట్ సెక్టార్లు టీచర్లు, ఆయాలు దీక్ష శిబిరం నుంచి మిల్ట్రీ క్యాంటీన్ వద్దగల సిడిపిఓ ఆఫీస్ కు ప్రదర్శనగా వెళ్లి అర్బన్ సి డి పి ఓకు షో కాస్ నోటీసులకు సంజాయిషీ పత్రాలను అందజేశారు.సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ మునెప్ప,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ లు మాట్లాడుతూ ప్రభుత్వానికి అంగన్వాడీ టీచర్లు ఆయాలు రాష్ట్రవ్యాప్తంగా సంజాయిసి పత్రాలు ఇచ్చి ప్రభుత్వానికి బదులిచ్చామని చెప్పారు. ఇక చట్టం తన పని తాను చూసుకుంటుందని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని న్యాయం మన వైపు ఉందని మనం కోరుకున్న కోరికలు వంద శాతం న్యాయమైనవని,

ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు.రాష్ట్రంలో అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నిరవదికదీక్ష విజయవాడలో ప్రారంభమయ్యాయని ప్రభుత్వం తమ ప్రాణాలు బలి తీసుకున్న బలి కావడానికి సిద్ధంగా ఉన్నామని దీక్షలో కూర్చున్న లీడర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. సమ్మె మరింత ఉధృతం చేస్తామని ఇక డ్యూటీలకు ఎవరు హాజరుకామని దీక్ష శిబిరంలో ప్రతిజ్ఞ చేశారు. దీక్షలకు సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా నాయకులు కె సుధాకరప్ప ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు, సిఐటి యు జిల్లా నాయకులు ఏం గోపాల్, కె ప్రభాకర్,మారేళ్ల విజయ్, రామాంజనేయులు, మెహమూద్, ఎస్ మహమ్మద్, రఫీ,కె రామకృష్ణలు నాయకత్వం వహించారు.

టీజీవీ ట్రేడ్ యూనియన్ కార్మికులకు అండ

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : కార్మికులకు అన్యాయం జరిగితే టిజివి ట్రేడ్ యూనియన్ అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని సి.క్యాంపులోని టి.జి లక్ష్మీ వెంకటేష్ కమ్యూనిటీ హాల్‌లో టిజివి ట్రేడ్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిజివి ట్రేడ్ యూనియన్ అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పారిశ్రామికవేత్త కార్మికుల కోసం సొంతంగా ట్రేడ్ యూనియన్ ఏర్పాటుచేయలేదని చెప్పారు. కార్మికులకు అండగా ఉండి, వారి జీవితాలు బాగుండాలన్న మంచి ఉద్దేశంతో తన తండ్రి టి.జి వెంకటేష్ ఈ ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేశారని తెలిపారు. టిజివి ట్రేడ్ యూనియన్ స్థాపించినప్పటి నుండి నేటి వరకు కార్మికులకు ఎన్నో విధాలుగా అండగా ఉన్నట్లు తెలిపారు.ఇక తన తండ్రి ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన అడుగుజాడల్లోనే తాను కూడా నడుస్తున్నట్లు చెప్పారు.ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సేవ కోసమే రాజకీయాల్లో పోటీ చేస్తున్న తనను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలన్నారు.ట్రేడ్ యూనియన్ నాయకులు, సభ్యులందరూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు. నగరంలోని చిల్డ్రన్స్ పార్కుతో పాటు, బిర్లాగేటు వద్ద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని బ్రతికే వారిని అక్కడి నుంచి తొలగించి వారిని రోడ్డున పడేశారన్నారు.టిజివి ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బాలయ్య, గౌరవ అధ్యక్షుడు శేషగిరిశెట్టి, చిన్న వ్యాపారస్తుల సంఘం నగర అధ్యక్షుడు జూటూరు రవి, అనుబంధ సంఘాల నాయకులు నరసింహులు, ఏసు, తిమ్మప్ప, రాఘవేంద్ర, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

గాంధీ పార్కులో మాట్లాడుతున్న జడ్పిటిసి దొరబాబు

విశాలాంధ్ర - ఆస్పరి : ఈ నెల 19వ తేదీన విజయవాడలో జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భారీగా ప్రజలు తరలి రావాలని జడ్పిటిసి దొరబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బీటెక్ వీరభద్ర, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పాండు, వైయస్సార్ యూత్ నాయకులు మసాల ప్రకాష్, బిణిగేరి సర్పంచ్ వెంకటేష్ లు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గాంధీ పార్క్ లో ఆలూరు నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి సూచన మేరకు మండల ప్రజా ప్రతినిధులు, దళిత నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అనుకోని రీతిగా అంగరంగ వైభవంగా ప్రభుత్వం నిర్వహించడం జరుగుతూ ఉందని కావున కుల మతాలకు అతీతంగా దళిత సంఘాల నాయకులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, యువకులు, ఎస్సీ బీసీ మైనార్టీ ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని ఆయన ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నెరవేర్చారని ఇది చారిత్రాత్మక ఘట్టం అని విజయవాడ నడి బొడ్డున 20 ఎకరాల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ వెంటే ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ-1 తిమ్మప్ప, మాజీ ఎంపీటీసీ యల్లప్ప, దళిత సంఘాల నాయకులు సుదర్శనం, రంగన్న, నరసప్ప, ఈరన్న, ప్రకాష్, మైనారిటీ నాయకులు గఫూర్, నాయకులు తిప్పన్న, ఈరన్న, గోవిందరాజులు, పులికొండ, బజారి, శివకోటి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 18, జనవరి 2024

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

యువతతోనే దేశాభివృద్ధి సాధ్యం - డీపీఓ నాగరాజు నాయుడు

విశాలాంధ్ర - కల్లూరు : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతకు డిపిఓ నాగరాజు నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం కర్నూలు నగరంలోని బ్లడ్ బ్యాంకులో అక్షయ శ్రీ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ , ఎస్ వికె ఫోటో గ్రాఫ్ అధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అక్షయ శ్రీ ఫౌండేషన్ సీఈవో కే.నాగార్జున అధ్యక్షత వహించగా డిపిఓ నాగరాజ్ నాయుడు, మెడికల్ ఆఫీసర్ రామ చంద్ర రావు ,శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమంది రక్తం కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తూ ఉంటారని ప్రతి ఒక్కరు రక్త దానం చేసి తోటి వారికి ఆదర్శంగా నిలవాలని ప్రాణాపాయ స్థితిలో తీవ్ర రక్త స్రావమై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరికి సకాలంలో రక్తం అందిస్తే వారికి పునర్జన్మ ఇచ్చిన వారం అవుతామన్నారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి కనీసం ఇద్దరు చొప్పున రక్తదానం ఇస్తే భవిష్యత్తులో రక్తం కొరత అనేది ఉండదని యువత ముందుకు వచ్చి అక్షయ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం ఎంతో హర్షించ తగ్గ విషయమని ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ దాదాపు 80 మందితో రక్తదానం చేసి ఉచితంగా డొనేట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.నాగార్జున, జి.విష్ణు, అమీనా, అయిసు, శిరీష, నందిని ,సుమన్, ప్రవీణ్,సందీప్,హరి ప్రసాద్ రావు, రేవంత్ , హేమంత్ ,ప్రేమ రాజు, సుమన్ ,ప్రవీణ్ ,హరి ప్రసాద్ రావు, సందీప్ ,హేమంత్, ప్రేమ రాజు దానియేలు, చిన్న రేవంత్,నాని, రామాంజనేయులు, రాజు, అక్షయ శ్రీ ఫౌండేషన్ స్టాఫ్ అయుసు, అమీనా, శిరీష, నందిని, ఇంద్రజ, సలోమి తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సహాయంతో పురుగులను నియంత్రించుకోండి

విశాలాంధ్ర - హెరాళగుంద : మండలంలోని రైతులు వ్యవసాయ పంట రక్షణ కోసం డ్రోన్ సహాయంతో పురుగుల మందును పిచికారి చేసి నియంత్రించు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ అన్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతనలో వికాసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది.వ్యవసాయ అధికారి ఆనంద్ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను ఎక్కువ మోతాదులో ఉపయోగించాలని రసాయనిక మందులను తక్కువ మోతాదులో ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. పాలక ప్రభుత్వాలు రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉన్నారని వారి సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6వేల కిసాన్ నిధి విడుదల చేస్తుందని, వైయస్సార్ రైతుభరోసా సున్నావడ్డీ ఇతర పథకాలు రైతుల కోసమే ప్రవేశపెట్టారని కొనియాడారు.డ్రోన్ యంత్రం ఉపయోగాల గురించి ప్రజలకు రైతులకు వివరించారు. కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, ఎండిఓ సుహాసిని, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వెంకట్రాముడు ,మండల బిజెపి కన్వీనర్ ప్రసాద్ ,బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిదానంద, సీనియర్ బిజెపి నాయకుడు జక్కనాచారి,జిల్లా బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సుధారాణి ,వెటర్నరీ డా.సోమశేఖర్ గౌడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సతీష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బోరు ఏర్పాటు

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో బుధవారం రూ.50వేలు పెట్టి గ్రామానికి సొంత ఖర్చుతో మంచి నీటి బోర్ బోయ రోగి రాముడు వేశారు.ఈ సందర్భంగా బోయ రోగి రాముడు మాట్లాడుతూ గ్రామంలో ఫ్లోరైడ్ నీళ్ల తాగడం వల్ల మోకాళ్ళ నొప్పులు, మరియు ఒళ్ళు నొప్పులు గ్రామంలో ప్రతి ఒక్కరికి వస్తుండటంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లం అక్కడ మంచి నీరు పరీక్ష చేస్తే ఆధికారులు పరీక్ష చేసిన తర్వాత రిపోర్ట్ కూడా ఈ నీళ్ల తాగడం వల్ల మోకాళ్ళ నొప్పులు,వళ్లు నొప్పులు వస్తున్నాయని తెలిపారు.నేను ఈ విషయం పై దృష్టి లో పెట్టుకొని సొంత ఖర్చుతో బోర్ వేశాను.అయితే భగవంతుడు దయ వల్ల మంచి నీళ్లు పడటం తో గ్రామంలో ప్రజలు సంతోష పడ్డారు.గ్రామస్తులు బోయ చిన్న శేకన్న,బోయ రోగి రాముడు ని అభినందించారు.

అందరి సహకారంతో దేవరగట్టు ఉత్సవాన్ని విజయవంతం చేశాం

విశాలాంధ్ర -హెరాళగుంద : నేరానికి దేవరగట్టు మాల మల్లేశ్వర బన్నీ ఉత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతం చేశామని ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులకు పోలీస్ స్టేషన్లో శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు .గ్రామ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అధ్య క్షతనలో జరిగిన సమావేశంలో ఏఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ కేవలం 9 నెలలు సేవలు ప్రజలకు అందించి వదిలి పై వెళ్లడం బాధాకరంగా ఉన్నదని అన్నారు. సిబ్బందితో మంచిగా ప్రవర్తించే వారిని అలాగే ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే వారిని అన్నారు .ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ దేవరగట్టు బన్నీ ఉత్సవం ఎన్నార్తి శాషావలి ,శెక్షావలి ఉరుసు ఉత్సవాలు గణేష్ నిమజ్జనం హనుమాన్ జయంతి ర్యాలీ రంజాన్ బక్రీద్ పండుగలను అందరి సహకారంతో ప్రశాంతంగా విజయవంతం చేయగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శేషప్ప, ఈసా, పంప, కుమార స్వామి, సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున, మండల వైసీపీ కన్వీనర్ షఫీ ఉల్లా,మాజీ సర్పంచ్ రాజా, పంపనగౌడ్, ఎంపీటీసీలు శివన్న ,మల్లికార్జున, ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీసులు రామాంజనేయరెడ్డి, పెద్దన్న,వెంకటేష్, అనిల్, షేక్షావలి, చంద్ర, గురుప్రసాద్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో భాగంగా నర్సాపురం క్రీడలు..

విశాలాంధ్ర - వెల్దుర్తి : సంక్రాంతి సంబరాల్లో భాగంగా నర్సాపురం గ్రామంలో సర్పంచ్ శీలఈరమ్మ, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన 10 ఓవర్ల టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో మండల పరిధిలోని గుంటుపల్లె జట్టు విజేతగా నిలిచింది. వారం క్రితంప్రారంభించిన టోర్నీలో 30 జట్లు పాల్గొనగా బుధవారం నాటిఫైనల్లో నర్సాపురం, గుంటుపల్లె జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గుంటుపల్లె జట్టు నిర్ణీత ఓవర్లలో84 పరుగులు చేయగా, నర్సాపురం జట్టు 64 పరుగులకు ఆలౌటైంది. బహుమతి ప్రధాన కార్యక్రమంలో విజేత జట్టుకు రూ.15వేలు, రన్నర్స్ జట్టుకు రూ.10వేలు, ట్రోఫీలు గ్రామ వైసీపీ నాయకుడు, సర్పంచ్ తన యుడు కృష్ణారెడ్డి అందించారు. నాయకులు, నిర్వాహకులు బాలమద్ది, గంగాధర్, మహబూబ్ బాష, ఎల్లరాజు, మధు, ఎం.మధు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల: మహనేత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాణత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అవిష్కరణ, సృతివనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని, వేలాదిగా ఈ మహోన్నత కార్యక్రమానికి తరలిరావాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కార్యక్రమ వివరాలను వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో 20ఎకరాల సువిశాల ప్రాంగణంలో 404 కోట్ల వ్యయంతో 125 అడుగుల ఎత్తైన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని, అలాగే సృతి వనాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో వేలాదిగా విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి కారు రవికుమార్, సంద్యాల పట్టణ అధ్యక్షులు పున్నాశేషయ్య, జాకీర్ హుస్సేన్ , మాజీ కౌన్సిలర్ అనీల అమృతరాజ్, వైకాపా నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, బీమనిపల్లి వెంకట సుబ్బయ్య, రామచంద్రుడు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శంకరానాయక్, వైఎస్సార్సీపీ రాయలసీమ జోన్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయిరాంరెడ్డి, బసవేశ్వరరెడ్డి, శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవుడికి వెండి శంకు చక్రముల తొడుగు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి కాలనీ (పై మాలాగేరి)లో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నందు చెన్నకేశవ స్వామి మూల విరాటానికి దాతలు డి.తిరుమలేష్, శశికళ కుటుంబ సభ్యులు స్వామి వారికి రూ.44 వేల విలువ చేసే 500 గ్రాముల వెండి శంకు చక్రముల తొడుగు చేయించారు.వారి సభ్యులకు వారికి శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కరుణ కటాక్ష, ఆయువు, ఆరోగ్య, ధన, ధాన్య, సిద్ధి,బుద్ధి, చేకూరాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా మీ కుటుంబంపై ఉండాలని లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం కమిటీ వారు స్వామి వారిని కోరుకున్నారు.

రతనాల సీమను రాళ్ళ సీమగా మార్చిన పాలకులు,కిసాన్ మోర్చా మహాధర్నాలో...!

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామిజి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో కర్నూలు జిల్లా, బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు కర్నూలు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బి ఎన్. ఈరన్న అధ్వర్యంలో ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, బిజెపి జిల్లా కార్యదర్శి తోగట నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహాధర్నా మహాధర్నా నిర్వహించారు. అనంతరం సోమప్ప సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ ఇంచార్జి తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాటి నుండి రాయలసీమ నాయకులు, పాలకులు అధికారం లో ఉండి కూడా రతనాల సీమ గా ఉన్న రాయలసీమ ను రాళ్ళ సీమగా మార్చారని ధ్వజమెత్తారు.ఈ జగన్మోహన్ రెడ్డి సీఎం వచ్చాక ఎన్నికలప్పుడు ఒక మాట, ఎన్నికలు అయ్యాక మరొక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికలప్పుడు జగన్మోహన్ రెడ్డి ఈ జిల్లాకు వచ్చినప్పుడు కర్నూలు జిల్లా ను సశ్యామలం చేస్తానని, పెండింగ్ ప్రాజెక్టులన్నీ మా ప్రభుత్వం వచ్చిన తక్షణమే పూర్తి చేస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచి ఈ రోజు ఒక్క ప్రాజెక్టుకు ఒక్క పైసా ఇవ్వలేదన్నారు.ఈ పెండింగ్ ప్రాజెక్టులు మూలంగా లక్షలాది ఎకరాలు బీళ్ల గా మారి రైతులందరూ అప్పుల పాలయ్యా రనీ విమర్శించారు.ఏలిన పాలకులు రతనాల రాయల సీమను రాళ్ల సీమగా మార్చారని తక్షణమే గుండ్రేవుల, వేదవతి ,గురురాఘవేంద్ర ప్రాజెక్టులను పూర్తి చేయాలని, సుంకేసుల డ్యాం ద్వారా భూములిచ్చిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని, కరువు మండలాలుగా ప్రకటించిన మండలాల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

వైసీపీ మండల కన్వీనర్‌కి పితృవియోగం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డికి పితృ వియోగం సంభవించింది. ఎంపీపీ శ్రీవిద్యకు మామ అయిన బాపురం సోమశేఖర్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సోమశేఖర్ రెడ్డి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సోమశేఖర్‌రెడ్డి బుధవారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పురుషోత్తం రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, రవిచంద్రా రెడ్డి, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప, ఏపీయూడబ్ల్యూజే నాయకులు సోమన్న, భీమన్న, రామన్న, ఏలియస్, లింగమూర్తి, శివ కుమార్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 27వ తేదిలోపు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024, పోలింగ్ స్టేషన్ లలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీ లోపు అన్ని పోలింగ్ స్టేషన్ లలో ర్యాంప్, రన్నింగ్ వాటర్, పవర్ సాకెట్/ట్యూబ్‌లైట్‌లు, విద్యుత్ సరఫరా ఏర్పాట్ల తో పాటు పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఇతర అడ్డంకులు ఏమైనా ఉంటే తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు..అదే విధంగా వికలాంగుల కోసం వీల్ చైర్, షేడ్ తదితర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ఈ మేరకు నోడల్ అధికారులు, ఈ ఆర్ ఓ లకు ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పోలింగ్ స్టేషన్ లను పరిశీలించి ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకొస్తే సవరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 9వ తేది వరకు వచ్చిన ఫార్మ్ లను క్లియర్ చేయడం జరిగిందన్నారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి రాయల సీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ రూమ్స్,డిస్పాచ్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, వాటిని కూడా రాజకీయ పార్టీ ప్రతినిధులకు చూపించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో లో భాగంగా ర్యాంప్, మంచి నీటి సౌకర్యం, విద్యుత్, కరెంట్ సాకెట్, పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ఏజెంట్లను కూడా ఏ పార్టీకి సంబంధించిన వారిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్వీప్ కార్యకలాపాలలో భాగంగా ప్రజలకు ఈవిఎంల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం రాజకీయ పార్టీ ప్రతినిధులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కె.పుల్లారెడ్డి, ఎస్.రాజేష్ బాబు, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, బిజెపి స్టేట్ ఎలక్షన్ సెల్ ప్రతినిధి సాయి ప్రదీప్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో నోడల్ అధికారులు ఆర్ అండ్ బి ఎస్ ఈ నాగరాజు, టిడ్కో ఎస్ ఈ లతో సమావేశమయ్యారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లనకు సంబంధించిన లేఔట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

క్రీడాకారులకు క్రీడా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడులో మండల స్థాయిలో విజేతలైన క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఎంపీడీవో అమానుల్లా బుధవారం క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.నియోజకవర్గ స్థాయిలో పోటీలు ఆత్మకూరులో ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయన్నారు.

పవిత్రతను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-కర్నూలు: మన చుట్టూ ఎటువంటి ఇబ్బందికర పరిస్థి తులూ సమస్యలు ఉన్నా ఉజ్వల భవష్యత్తు, స్థిరమైన జీవితం కోసం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి, పవిత్రతను కాపాడుకుంటూ, భావి తరాలకు మార్గ దర్శకంగా నిలవాలని హెర్మో న్ క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ పాస్టర్, యూత్ ఎవాంజిలిస్టిక్ సోల్జర్స్ ఆఫ్ క్రిస్టియన్ అసెంబ్లీస్ వ్యవస్థాపకులు డి.జాన్ మోజస్ అన్నారు. గత ఆదివారం నుంచి పెద్దపాడు సమీపంలోని రాజ్ పుష్ప ఫంక్షన్ హాల్ లో జరిగిన యూత్ క్యాంప్ బుధవారం సాయంత్రంతో ముగిశాయి. పాస్టర్ డి.జాన్ జాషువా ఆధ్వర్యంలో జరిగిన ఈ యూత్ క్యాంప్‌కు పలు రాష్ట్రాల నుంచి యువత తరలి వచ్చారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ యూత్ క్యాంప్‌లో పాస్టర్ జాన్ మోజస్ వ్యవహరించారు.

ఆలయాల్లో అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ వేడుకలు

విశాలాంధ్ర-బనగానపల్లె: ఈనెల 22 అయోధ్య నగరంలో దివ్యమైన భవ్య మైన అలయనిర్మాణం మొదటి అంతస్థు లోని మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రమూర్తి, బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ పురస్కరించుకుని అయోధ్య శ్రీరామతీర్థ ట్రస్టు ఆదేశం మేరకు బనగానపల్లె పట్టణంలో గల శ్రీఅంజనేయ స్వామి దేవాలయం, అయ్యప్పస్వామి దేవాలయాల్లో ప్రాణప్రతిష్ఠ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.పట్టణంలో ఉన్న ప్రతి హిందూ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పీఎం జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ఆదివాసులకు ఓ వరం

విశాలాంధ్ర-పాణ్యం : గిరిజనుల అభివృద్ధి కోసం న్యూ డిల్లీలో భారత దేశం లోని100 జిల్లాలలో (ఆంధ్ర ప్రదేశ్‌లో 08 జిల్లాలు) ప్రధాన మంత్రి - జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పి.యమ్ -జన్ మాన్) కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రారంభించారు.మండల పరిధిలోని నెరవాడ మెట్ట వద్ద ఏపి గురుకుల బాలికల పాఠశాలలో ప్రధాన మంత్రి - జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పి.యమ్ -- జన్ మాన్) వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ మనజీర్ జీలాని సమూన్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, న్యూఢిల్లీ మోటా జనరల్ మేనేజర్ ఆర్.జె.కచ్చప్, ఐ.టి.డి.ఏ.అధికారి బి. రవీంద్రారెడ్డి, జిల్లా అధికారులు, జెడ్‌పిటిసి, ఎంపిపి, సర్పంచ్ లు,గురుకుల విద్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ వర్చువల్ కార్యక్రమములో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు (అందరికీ పక్కా గృహాలు, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి, గ్రామ గ్రామానికి రహదారుల నిర్మాణం, ప్రతి ఇంటికి విద్యుత్, అందరికి నాణ్యమైన విద్య, నైపుణ్య వికాసం, అందరికి ఆరోగ్యం, అందరికి పౌష్టికాహారం, జీవనోపాదులు మెరుగుపరచడం, ప్రచార సాధనాల సౌకర్యాలను మెరుగుపరచడం, ఉచిత రేషన్ (ఆహార సరుకులు), ఉచిత వంట గ్యాస్, ఆయుష్మాన్ భారత్, గర్భిణీ స్రీలకు ఆర్థిక సహాయం, పాలిచ్చే తల్లులకు పోషకాహారం, హాస్పిటల్ నందు కాన్పు, టి.బి.నిర్మూలన, బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు) గురించి ఆదివాసీలతో ముఖాముఖి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించారు.ఆదివాసులందరికి, దేశంలోని ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పథకాలన్నింటినీ ఆదివాసీలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్యాస్ కనెక్షన్ లేని వారికి ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకం ద్వారా ఆదివాసులు అందరికీ ఉచిత గ్యాస్ లు ఉచిత గ్యాస్ పంపిణీ అందజేస్తామన్నారు.పి.వి.టీ.జి గిరిజన సమూహాల జీవితాలను మెరుగుపరచడానికి 11 కీలకమైన మౌలిక సదుపాయాలపై ఈ మిషన్ దృష్టి సారించిందన్నారు. 18 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అమలు చేస్తున్న ఈ మిషన్ వచ్చే మూడేళ్ళలో రూ.24,000 వేల కోట్లు కేటాయించమన్నారు.పి.ఎం-జన్ మాన్ క్రింద అర్హులైన చెంచులకు ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ లను జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ పంపిణీ చేశారు.జిల్లాలోని ఆదివాసీలకు 469 పక్క గృహాలు మంజూరు చేసామన్నారు.